TJ99 NEWS అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 81 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 31 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

## పశ్చిమాసియా సంక్షోభంపై
# కేంద్రం అలర్ట్

- ఇంధన భద్రత, భారతీయుల రక్షణపై మోదీ కీలక ఆదేశాలు
- పశ్చిమాసియా పరిస్థితిపై నాలుగోసారి కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశం
- ఇంధనం, ఎరువుల సరఫరాపై సమీక్ష, సముద్ర నావికుల భద్రతకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచన



## తప్పుడు ప్రచారాలు
# నమ్మవద్దు

- ఇందిరమ్మ ఇళ్ల పథకంపై వదంతులు నమ్మొద్దన్న హౌసింగ్ బోర్డు వీసీ వి.పి.గౌతమ్
- క్యూర్ పరిధిలో ఇళ్లకు దరఖాస్తు చేస్తే ఇతర పథకాలు నిలిచిపోవని స్పష్టీకరణ
- సోషల్ మీడియా ప్రచారాలు నమ్మొద్దని విజ్ఞప్తి




హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి.గౌతమ్ తెలిపారు. క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసినట్లయితే పథకాలు నిలిచిపోవని ఆయన స్పష్టం చేశారు. - మిగతా3లో



## విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం

- రాజ్యసభకు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు
- కేంద్రంపై ప్రతిపక్ష నేత ఖర్గే విమర్శలు
- అమిత్ షా వివరణ ఇవ్వాలని డిమాండ్
- రాజకీయాల కోసమే బిల్లు తెచ్చారని ఆరోపణ
- పేపర్ లీక్‌లపై అమలు వ్యవస్థ బలోపేతం చేయాలని సూచన
- విద్యార్థుల ఉద్యమం వల్లే ప్రభుత్వం దిగివచ్చిందన్న ఖర్గే

## 2034 వరకు నేనే
# ముఖ్యమంత్రి

- విద్యలో నాణ్యత పెరగాలి
- విద్యాశాఖకు నేనెందుకు రాజీనామా చేయాలి?
- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార బాధ్యత తాను తీసుకుంటానన్న సీఎం రేవంత్
- విద్యకోసం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధమని వెల్లడి
- ఏడాదికి 10 నుంచి 12 మంది టీచర్లను విదేశాలకు పంపిస్తామని స్పష్టీకరణ



హైదరాబాద్

ఆర్థిక సమస్యలు వెనకబాటుతనానికి కారణం కావటం లేదని, కేవలం విద్య లేకపోటవమే కారణమవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఐదేళ్ల పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికోసం కృషి చేయాలని ఉపాధ్యాయుల బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మండల స్థాయిలో పాఠశాలల సమస్యలను ఉపాధ్యాయ సంఘాలు డిసెంబర్ నాటికి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. 2034 వరకు తానే సీఎంగా ఉంటానన్న రేవంత్ రెడ్డి మధ్యతరగతి నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదివి తాను సీఎం అయ్యానని గుర్తుచేశారు. ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యా విధానాలు, పాఠశాలలు అవలంభిస్తున్న విధానాలను స్టడీ చేసి వచ్చిన ఉపాధ్యాయులతో సీఎం ఇంటరాక్ట్ అయ్యారు. ప్రపంచంతో పోటీ పడాలంటే విద్యలో నాణ్యత పెరగాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఇటీవల జర్మనీ, ఫిన్లాండ్ దేశాల్లో పర్యటించి అక్కడి విద్యా వ్యవస్థను స్టడీ - మిగతా3లో

## పేపర్ లీక్‌లపై కేంద్రం ఉక్కుపాదం

- రాజ్యసభలోనూ ఆమోదం పొందిన బిల్లు
- రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే అమల్లోకి చట్టం
- గరిష్ఠంగా రూ.10 కోట్ల జరిమానా
- జైలు శిక్ష, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ
- ఎన్‌టీఏపై ప్రతిపక్షం విమర్శలు
- సమగ్ర సంస్కరణలపై కొనసాగుతున్న డిమాండ్



## కూరగాయల సాగును
# ప్రోత్సహించండి

- సెంట్రలైజ్డ్ కిచెన్ల చుట్టూ ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రోత్సాహం
- రైతులకు 75% సబ్సిడీతో విత్తనాలు
- రైతులు పండించిన పంటలను
- ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- ఎల్ నినోపై రూపొందించిన నివేదికను సీఎంకు అందజేసిన నిపుణుల కమిటీ



హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖతోపాటు ఇతర అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను భారీ సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం- మిగతా3లో

## ఈ20 పెట్రోల్ వాహనాలకు సురక్షితమే

- ఇంజిన్ దెబ్బతినదు కానీ మైలేజ్ తగ్గొచ్చు!'- కేంద్రం కీలక ప్రకటన
- ఈ20 పెట్రోల్ వల్ల వెహికిల్ ఇంజిన్‌కు నష్టం లేదన్న కేంద్రం
- 20 కోట్ల బైకులు, 3 కోట్ల కార్లలో సమస్యల్లేవని స్పష్టం
- కొన్ని వాహనాలకు మైలేజ్ స్వల్పంగా తగ్గొచ్చని క్లారిటీ- వందేమాతరం బిల్లు ఆమోదం





## యువతకు, ప్రభుత్వానికి మధ్య నమ్మకమే కీలకం

- కేంద్రం ఆ హామీలను నిలబెట్టుకుంటే సంతోషం: వాంగ్‌చుక్
- వందే భారత్ ప్రయాణాన్ని ప్రశంసించిన సోనమ్ వాంగ్‌చుక్
- విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు పెట్టొద్దంటూ కేంద్రానికి విజ్ఞప్తి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని సీజేపీ ఫౌండర్ అభిజీత్ దిప్కే డిమాండ్

- కృష్ణా పరీవాహకంలో ఆల్మట్టి నుంచి జూరాల వరకు గేట్లు ఎత్తివేత...
- శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా పెరుగుతున్న వరద
- ఎగువ గోదావరిలోనూ వరద ఉధృతి.. శ్రీరాంసాగర్‌కు భారీ ప్రవాహం
- పోటెత్తిన కడెం, ప్రాణహిత, ఇంద్రావతి
- కడెం గేట్లు ఎత్తివేత.. ఎల్లంపల్లి, మేడిగడ్డ, సమ్మక్క, సీతమ్మసాగర్‌కు భారీ వరద
- నేడు భద్రాచలం వద్ద 10 లక్షల క్యూసెక్కులకు చేరనున్న వరద ప్రవాహం

## కృష్ణా, గోదావరి
# పరవళ్లు

మెండుగా వానలు.. నిండుగా ప్రాజెక్టులు!



హైదరాబాద్ /గద్వాల/మంచిర్యాలరూరల్

బిరబిరా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది..గలగలా గోదావరి పరుగులు పెడుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో ఎడతెరపి లేని వర్షాలతో కృష్ణా, గోదావరి నదులు వరదెత్తాయి. శ్రీశైలం ప్రాజెక్టు వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. దీంతో ప్రాజెక్టుకు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. గురువారం ఉదయం 6 గంటలకు జలాశయానికి 30,194 క్యూసెక్కుల వరద రాగా, సాయంత్రం 6 గంటల వరకు 89,240 క్యూసెక్కులకు పెరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు - మిగతా3లో

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, IPS**

వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి

తెలుగు జాతి న్యూస్,,,











రాబోయే 48 గంటల పాటు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, వికారాబాద్ జిల్లా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, IPS గారు తెలిపినారు. జిల్లాలో అందరూ పోలీసు అధికారులు, సిబ్బంది 24ఐ7 అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశం.ప్రతి పోలీస్ స్టేషన్‌లో అత్యవసర పరిస్థితులకు వెంటనే స్పందించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచన.రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, పంచాయతీరాజ్ తదితర శాఖలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని ఆదేశం. అంబులెన్సులు, వైద్యులు, సహాయక బృందాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచన.వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు ఉద్ధృతంగా ప్రవహిస్తే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరిక.అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, పిల్లలను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వవద్దని సూచన.పాత ఇండ్లలో నివసించే కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలాలని, శిథిల భవనాలు, చెట్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని సూచన.రోడ్లపై నీరు నిల్వ ఉండటం, గుంతలు కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలని సూచన.గ్రామ సర్పంచ్‌లు, ఇతర శాఖల అధికారులతో కలిసి వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు ఆదేశం.ప్రమాదకర వాగులు, కల్వర్టులు, వరద ముంపు ప్రాంతాల వద్ద రోడ్డు బ్లాక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ గారి సూచన. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం, ట్రాఫిక్ మళ్లించడం, సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఎస్పీ గారు తెలిపారు.అత్యవసర సహాయం అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్--100 లేదా వికారాబాద్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ -- 8712670056 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, IPS గారు ప్రజలకు తెలియజేయడం జరిగింది.

# మోడీ పాలనలో పేదరికం,నిరుద్యోగం పెంపు







**సిపిఐ జాతీయ నాయకుడు బాగం హేమంతరావు..**

**బోనకల్‌లో ఘనంగా సిపిఐ శిక్షణా తరగతులు..**

బోనకల్ (ఖమ్మం జిల్లా) జులై 30, తెలుగు జ్యోతి ప్రతినిధి:

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలన తీరుతో దేశంలో ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఈ పరిణామం దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ శక్తులు దేశ సంపదను తమ గుప్పిట్లోకి తీసుకుంటున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు.?గురువారం బోనకల్ స్థానిక ఎస్ఆర్ కళ్యాణ మండపంలో సిపిఐ మధిర, బోనకల్, చింతకాని మండలాల సంయుక్త శిక్షణా తరగతులు నిర్వహించారు.కార్యక్రమానికి ముందుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.బత్తినేని నీరజ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన ఈ శిక్షణా తరగతుల్లో బాగం హేమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

**ఆదానీ చేతుల్లోనే నిర్ణయాలు..**

మోడీ అధికారంలోకి వచ్చేనాటికి వందల కోట్లకు పరిమితమైన కార్పొరేట్ శక్తులు, ఈ దశాబ్దకాలంలో వేల, లక్షల కోట్లకు పడగలెత్తాయని హేమంతరావు విమర్శించారు. మోడీ తీసుకునే కీలక నిర్ణయాలన్నీ ఆదానీ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దేశంలో కేవలం 1 శాతం మంది ధనవంతుల చేతుల్లోనే 99 శాతం సంపద కేంద్రీకృతమై ఉందన్నారు.మోడీ పాలన ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, ప్రైవేట్ రంగానికి ఊతమిచ్చేలా సాగుతోందని మండిపడ్డారు.

**అల్పాదాయ వర్గాల్లో అశాంతి...**

దేశంలో ప్రధాన రంగాడైన వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, నిరుద్యోగం పెరిగిపోతోందని ఆయన తెలిపారు.అల్పాదాయ వర్గాల సంఖ్య గణనీయంగా పెరగడం వల్ల దేశంలో అశాంతి వాతావరణం నెలకొంటోందన్నారు. ఇదే సమయంలో మతోన్మాద శక్తులు భక్తి ముసుగులో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని హెచ్చరించారు.

**హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం...**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని హేమంతరావు విమర్శించారు. కాంగ్రెస్ కేవలం మాటలకే పరిమితమవుతోందని, ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు.

**కమ్యూనిస్టుల పాత్ర కీలకం...**

ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో దేశానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతగానో ఉందని, దానికి అనుగుణంగా పార్టీ నిర్మాణ కర్తవ్యాలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సంసిద్ధులను చేయాలన్నారు. పార్టీ శాఖల నిర్మాణం పటిష్టంగా ఉండడంతో పాటు ప్రచారం, ప్రజా ఆందోళనలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాజిక, ప్రజా సమస్యలను పరిష్కరించే శక్తి ఒక్క కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు.ఈ శిక్షణ తరగతులలో పార్టీ కర్తవ్యాలు, ప్రచారం అనే అంశాన్ని జిల్లా కార్యదర్శి దండి సురేష్,భారత జాతీయ ఉద్యమం,కమ్యూనిస్టు పార్టీ పాత్ర అనే అంశాన్ని జమ్ముల జితేందర్ రెడ్డి, కులం, మతం,వర్గపోరాటం అనే అంశాన్ని సింగు నరసింహారావు, ప్రపంచీకరణ, దాని ప్రభావం అనే అంశాన్ని ఏనుగు వెంకటేశ్వరరావు భోదించారు. ఈ శిక్షణ తరగతులలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, ఏనుగు గాంధీ, పావులూరి మల్లికార్జున రావు, ఎంఏ రహీం, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, దూసరి గోపాలరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, జక్కుల రామారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్, ఆకెన పవన్ పలువురు సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పూరిగుడిసెలు లేని తెలంగాణయే లక్ష్యం

**అన్నపురెడ్డిపల్లిలో రూ.2.77 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన**

**సీతారామ నిర్వాసితుల సమస్యలు వారంలోగా తేల్చాలని అధికారులకు స్పష్టమైన ఆదేశం**

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):





ప్రజా సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణలో పూరిగుడిసెలు లేని పేదరికరహిత సమాజాన్ని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన సంకల్పమని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్‌లతో కలిసి రూ. 2.77 కోట్లకు పైగా అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసానికి మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతాయని, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వారంలోగా సీతారామ నిర్వాసితుల సమస్యల పరిష్కారం ప్రాజెక్టు భూనిర్వాసి తుల సమస్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి సీతారామ ప్రాజెక్టు బాధితుల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి వారం రోజుల్లోగా పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, హౌసింగ్ పీడీ, జిల్లా పంచాయతీ అధికారి అనూష, తాసిల్దార్, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మియాపూర్ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**ప్రేమ పేరుతో వేధింపులు**

**తల్లి హత్య చేసిన యువకుడిపై కోర్టు కఠిన తీర్పు**

తెలుగుజ్యోతి,మియాపూర్, జూలై 30:



మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో చోటుచేసుకున్న సంచలన హత్య కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. రంగారెడ్డి జిల్లా ఎల్‌బీ నగర్‌లోని 12 అదనపు జిల్లా ఢ సెషన్స్ న్యాయస్థానం ఈ రోజు జూలై 30, 2026 తీర్పు వెలువరించింది.ఈ కేసులో నిందితుడు యెద్దు సందీప్ కుమార్, బబ్లు 26, గుంటూరు జిల్లా నివాసి. బాధితురాలు శోభ 30, కాగా, ఆమె కుమార్తె వైభవి ఈ దాడిలో గాయపడింది.పోలీసుల వివరాల ప్రకారం, 2018లో వైభవితో పరిచయం ఏర్పరుచుకున్న నిందితుడు, తరువాత ఆమెపై అనుమానం పెంచుకుని వేధింపులకు దిగేవాడు. ఆమె అతన్ని దూరంగా పెట్టినా, వేర్వేరు ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదిస్తూ ఇబ్బంది పెట్టేవాడు.2022 మేలో వైభవి తన కుటుంబంతో కలిసి మియాపూర్ ఆదిత్యనగర్‌లో నివాసం ఉంటుండగా, 13 డిసెంబర్ 2022 ఉదయం నిందితుడు వారి ఇంటికి వెళ్లి వాగ్వాదానికి దిగాడు. అనంతరం కత్తితో వైభవి మరియు ఆమె తల్లి శోభపై దాడి చేశాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శోభ చికిత్స పొందుతూ మరణించింది.ఈ కేసులో కోర్టు నిందితుడికి ఐ పి సి సెక్షన్ 302 కింద జీవిత ఖైదు మరియు 10,000 జరిమానా, సెక్షన్ 307 కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ?10,000 జరిమానా, సెక్షన్ 452 కింద 3 నెలల జైలు శిక్ష మరియు5,000 జరిమానా విధించింది.ఈ కేసును అప్పటి ఇన్స్పెక్టర్ ఎన్. తిరుపతి రావు ప్రస్తుతం ఏసీపీ దర్యాప్తు చేశారు. పోలీసుల సమన్వయం, ప్రజా అభియోగ బృందం కృషితో ఈ కేసులో విజయవంతమైన శిక్ష విధింపు సాధ్యమైంది.

## చిన్నారి అద్విక్ ను ఆశీర్వదించిన మధిర ప్రెస్ క్లబ్...



మధిర ఖమ్మం జిల్లా జూలై 30 తెలుగు జ్యోతి ప్రతినిధి:

ప్రముఖ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు మనవడు వాసిరెడ్డి అద్విక్ మొదటి పుట్టినరోజు వేడుకలను మధిర రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ మిత్రులు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించి అద్విక్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, సహాయ కోశాధికారి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శి చారు గుండ్లలక్ష్మీనరసింహమూర్తి పాల్గొన్నారు.

## విద్యాసంస్థల పీఈటీలతో సమీక్ష సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణపై కొత్తగూడెంలోని వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటిలతో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పీఈటీలతో స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఎవరెవరు ఏమేమి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారో ఎంత మంది విద్యార్థులు పాల్గొంటారో వివరముగా అడిగి తెలుసుకున్నారు. ఈ వేడుకలలో తెలంగాణ సంప్రదాయాలు ఉట్టి పడేలా ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో సహాయ పడాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, డివై.పిఎం కే.శివ కుమార్, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్, బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య, ఎం.కొమరయ్య, మెంగని అశోక్, కే.వి.ప్రసాద్, పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటిలు పాల్గొన్నారు.

# శిక్షణతో సింగరేణి ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి







**సింగరేణి డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు**
**అప్రెంటిస్ అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రదానం**

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ యువతకు నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా వారి భవిష్యత్ ఉపాధికి బలమైన పునాదిగా నిలుస్తుందని సింగరేణి డైరెక్టర్(పి అండ్ పి)కే.వెంకటేశ్వర్లు తెలిపారు. దసింగరేణి సంస్థలో ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి కోసం కొత్తగూడెం ఏరియాలోని 3 ఇన్క్లైన్ నందు ఏర్పాటు చేసిన ట్రైనింగ్ సెంటర్ ను గురువారం డైరెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ యువతకు నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా వారి భవిష్యత్ ఉపాధికి బలమైన పునాదిగా నిలుస్తోందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకున్న యువతకు ఉద్యోగావకాశాలు మరింత విస్తృతంగా లభిస్తాయని అప్రెంటిస్ శిక్షణ ఆ దిశగా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జీవీటీసీ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం భద్రతా ప్రమాణాలపై నిరంతర శిక్షణ అందించడం వల్ల ఉద్యోగుల సామర్థ్యం ఉత్పాదకత భద్రత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. తర్వాత ఆయన జీవీటీసీ శిక్షణా కేంద్రంలోని తరగతి గదులు ఆధునిక శిక్షణా పరికరాలు భద్రతా సదుపాయాలను పరిశీలించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో విటిసి నందు 2084 మంది సింగరేణి ఎంప్లాయ్స్ 4952 మంది కాంట్రాక్ట్ వర్కర్స్ మొత్తంగా 7036 శిక్షణ పొందినట్లు తెలిపారు. నాణ్యమైన శిక్షణతో పాటు విలువైన పని అనుభవాన్ని అందించడం ద్వారా సింగరేణి సంస్థ దేశానికి నైపుణ్యం కలిగిన వారిని అందిస్తోందన్నారు. శిక్షణతో పొందిన విజ్ఞానాన్ని ఉద్యోగ జీవితంలో సమర్థవంతంగా వినియోగించి సంస్థలకు సమాజానికి ఆదర్శంగా నిలవాలని అభ్యర్థులకు పిలుపునిచ్చారు. అలాగే నిరుద్యోగులకు స్కిల్ డేవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తు 2025-2026 సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆద్వర్యంలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ (శంషాబాద్) లో కొంతమందికి ఈ ఫౌండేషన్ ద్వారా ఉద్యోగాలు లబించినట్లు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అప్రెంటిస్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు జీఎం హెచ్ఆర్డి ఆర్.విజయ ప్రసాద్, జీఎం షాలెం రాజు, వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్.ఓ టు జీఎం గోవిందరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏజీఎం (ఫైనాన్స్)బీభత్స, ఏజీఎం(సివిల్)రామకృష్ణ, కె.రాజారాం, ఏరియా ఇంజనీర్ వి.రామకృష్ణ, విటిసి మేనేజర్ లక్ష్మణ్, డిజిఎం(ఈ అండ్ ఏం) ఏరియా వర్క్ షాప్ క్రిస్టోఫర్, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, మేనేజర్(ఐటి) శేష శ్రీ, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి.తౌర్య, ఎస్ ఈ చంద్రశేకర్, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఏరియా అధికారులు, అప్రెంటిస్ అభ్యర్థులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం పాల్వంచ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ తుకారం రాథోడ్, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లెనినా, సఖి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి తదితరులు పాల్గొని ప్రసంగించారు. మానవ అక్రమ రవాణా ప్రమాదాలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మవద్దని ఎవరైనా మోసపూరితంగా లేదా బలవంతంగా తమను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే వెంటనే గట్టిగా అరుస్తూ చుట్టుపక్కల వారి సహాయం కోరాలని సూచించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం తీసుకోవాలని కోరారు. హెల్ప్లైన్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాల్వ సుధాకర్ రావు, జిల్లా అధ్యక్షుడు మాలోత్ రామ్ధాస్ నాయక్, జిల్లా సలహా కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## "మిషన్-80" ప్రపంచ రికార్డు పోస్టర్ ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

తెలుగుజ్యోతి హైదరాబాద్, జూలై 30:



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "మిషన్-80" ప్రపంచ రికార్డు ప్రయత్నం పోస్టర్ను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన కార్యాలయంలో గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. కరాటే రంగంలో విశేష సేవలందిస్తున్న వి. సుధాకర్ చేపట్టనున్న ఈ వినూత్న ప్రపంచ రికార్డు ప్రయత్నం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా గర్వకారణమని పేర్కొన్నారు. సుధాకర్ విజయవంతంగా ప్రపంచ రికార్డు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. 09 ఆగస్టు 2026న ఉదయం 9 గంటలకు హైదరాబాద్, నారాయణగూడ లోని డా. జి.ఎస్. మెల్కోటే పార్క్ లో జరగనున్న ఈ కార్యక్రమంలో వి. సుధాకర్ కేవలం 8 నిమిషాల్లో 9 రకాల కరాటే బాడీ టెక్నిక్స్ ఉపయోగించి 80 షాబాద్ టైల్స్ను బద్దలు కొట్టి ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రపంచ రికార్డు ప్రయత్నం భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నివాళిగా, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హిమాయత్నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్న గౌడ్, జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి, ప్రపంచ రికార్డు ప్రయత్నకర్త వి. సుధాకర్, అమృత రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, క్రీడాభిమానులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ చారిత్రాత్మక ప్రపంచ రికార్డు ప్రయత్నాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూజీసీ అటానమస్ హోదా

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భారత ఉన్నత విద్యా వ్యవస్థలో ప్రతిష్ఠాత్మకమైన విశ్వవిద్యాలయ మంజూరి సంఘం (యు జి సి) అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదాను మంజూరు చేసింది. ఈ హోదా 2026--27 విద్యా సంవత్సరం నుండి 2030--31 విద్యా సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల కాలానికి అమలులో ఉండేలా యూజీసీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పద్మ హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన అధ్యాపక బృందం బోధనేతర సిబ్బంది విద్యార్థులు పూర్వ విద్యార్థులు సిపిడిసి సభ్యులు తల్లిదండ్రులు ఉన్నత విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా, కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన సహకార ఫలితంగానే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఐక్యుఏసి కో-ఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ అటానమస్ హోదా ద్వారా విద్యార్థులకు సమకాలీన అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళికలు నైపుణ్యాధారిత కోర్సులు వినూత్న బోధనా



విధానాలు పరిశోధన ఉపాధి అవకాశాలకు అనుసంధానమైన విద్యను అందించే అవకాశం మరింత విస్తృతమవుతుందని తెలిపారు. కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ హోదా కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. అటానమస్ హోదా సాధించడం ద్వారా శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా రంగంలో మరో చారిత్రక విజయాన్ని తన ఖాతాలో నమోదు చేసుకుంది. భవిష్యత్తులో నాణ్యమైన ఉన్నత విద్య పరిశోధన ఆవిష్కరణలకు కేంద్రంగా కళాశాలను తీర్చిదిద్దేందుకు యాజమాన్యం అధ్యాపకులు సమిష్టిగా కృషి చేస్తామని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

# ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ ఫలాలు

**అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
**పూరి గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం**
**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**చంద్రుగొండ మండలంలో రూ.1.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ ఫలాలు చేరవేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో మంత్రి పొంగులేటి విస్తృతంగా పర్యటించి రూ. 1.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రి మంగయ్య బంజార గ్రామంలో రూ. 45 లక్షల వ్యయంతో మంగయ్య బంజారు--గానుగపాడు రహదారిపై గ్రావెల్ రోడ్డు కల్వర్టు నిర్మాణం ఇల్లంగి బాబు ఇంటి నుండి కాజ్వే వరకు సీసీ రోడ్డు కాజ్వే నుండి గానుగపాడు రహదారి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి 24 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసినట్లు ప్రకటించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం గ్రామీణాభివృద్ధి మహిళా సాధికారత యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 8.21 లక్షల కోట్ల అప్పులతో వదిలి వెళ్లినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి ఇటీవల మరో 16 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ స్వయం సహాయక సంఘాలకు రూ. 70 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మంజూరు చేశామని మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం రైతు సంక్షేమ కార్యక్రమాలు సామాజిక భద్రతా పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహాల పథకం కింద తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల గృహాలు, రెండో విడతలో మరో 2.50 లక్షల గృహాలు మంజూరు చేసి మొత్తం 7 లక్షల ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని చేపట్టామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలో ప్రత్యేకంగా లక్ష ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఒక్క పేద కుటుంబం కూడా పూరి గుడిసెలో నివసించకుండా ప్రతి అర్హత కుటుంబానికి శాశ్వత గృహాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు అంతర్గత రహదారులు కల్వర్టులు తాగునీటి సదుపాయాలు ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చంద్రుగొండ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు.



**గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం..**

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మంగయ్య బంజార గ్రామం మొదటగా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యిందని తెలిపారు. అప్పటి నుంచి గ్రామంలో మౌలిక వసతుల కల్పన సీసీ రోడ్లు తాగునీటి సదుపాయాలు గృహ నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో చంద్రుగొండ మండలానికి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు మంజూరవుతున్నాయని ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని పనులను కూడా చేపడతామని తెలిపారు.

**పూరి గుడిసెల సర్వే పూర్తయింది..**

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలో ఇందిరమ్మ గృహాల కోసం పూరి గుడిసెల సర్వే పూర్తయిందని తెలిపారు. అర్హుల గుర్తింపు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల



ప్రకారం పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం "ఫ్రైడే--డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం దోమల నివారణ తాగునీటి పరిశుభ్రత ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పనకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, చంద్రుగొండ తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, పంచాయతీ అధికారి అనూష, గృహ నిర్మాణ శాఖ పిడి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ నీటి కుంట స్థలాన్ని పరిశీలించిన అధికారులు -- గ్రామ సర్పంచ్...

**వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అభియాన్ కింద రైతు జలనిధి (ఫార్మ్ పాండ్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి....**

**చింతకాని, ఖమ్మం జిల్లా జూలై 30 తెలుగు జ్యోతి:**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న రైతు జలనిధి (ఫార్మ్ పాండ్) పథకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు చింతకాని మండలంలోని తిరుమలాపురం గ్రామంలో గురువారం రోజు బల్లి రామకృష్ణ వ్యవసాయ క్షేత్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) కార్తీక్, గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, గ్రామపంచాయతీ టీఏ వై. కృష్ణయ్య కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు తమ వ్యవసాయ భూముల్లో రైతు జలనిధి (ఫార్మ్ పాండ్)లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సేకరించిన నీటిని అవసరమైన సమయంలో పంటలకు




వినియోగించడం ద్వారా సాగునీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. అంతేకాకుండా భూగర్భ జలాల మట్టం పెరగడం, పంటల దిగుబడి మెరుగుపడడం, ఎండాకాలంలో కూడా సాగుకు నీటి లభ్యత ఉండడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ఫార్మ్ పాండ్‌ల ద్వారా చేపల పెంపకం, పశువుల తాగునీటి అవసరాలు తీర్చుకోవడం, సూక్ష్మ సేద్యం చేపట్టడం వంటి అదనపు ప్రయోజనాలు కూడా పొందవచ్చని పేర్కొన్నారు. రైతుల భూవిస్తీర్ణాన్ని బట్టి వివిధ పరిమాణాల్లో ఫార్మ్ పాండ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ధరణి పత్రాలు, బ్యాంకు ఖాతా వివరాలతో గ్రామపంచాయతీ కార్యాలయం, వ్యవసాయ శాఖ అధికారులు, ఏపీఓ లేదా ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని నీటి సంరక్షణ చర్యలు చేపట్టి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గోగుల నరసింహారావు, బల్లి వీరభద్రం, మడిపల్లి రామకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిచిన్న గ్రామం నుంచి సుప్రీమ్ కోర్టు వరకు

**బిన్యాయమే లక్ష్యం సేవే జీవితం సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ యర్రంశెట్టి జయభరత్ విజయగాథ**

**హైదరాబాద్ జులై 30 (తెలుగు జ్యోతి ప్రతినిధి)**






సమాజంలో కొందరు విజయాన్ని సంపాదిస్తారు... మరికొందరు విజయంతో పాటు గౌరవాన్ని కూడా సంపాదిస్తారు. కానీ అరుదుగా కొంతమంది మాత్రమే తమ విజయాన్ని సమాజానికి అంకితం చేస్తారు. అలాంటి అరుదైన వ్యక్తిత్వమే సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ యర్రంశెట్టి జయభరత్ఒక చిన్న గ్రామంలో జన్మించిన సాధారణ బాలుడునేడు దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీమ్ కోర్టులో న్యాయవాదిగా నిలబడటం వెనుక ఎన్నో కన్నీళ్లు, కష్టాలు, త్యాగాలు,అచంచలమైన ఆత్మవిశ్వాసం, అంతులేని కృషి దాగి ఉన్నాయి. న్యాయాన్ని వృత్తిగా కాకుండా ఒక బాధ్యతగా, సేవగా, జీవిత ధర్మంగా భావిస్తూ వేలాది మంది జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తున్నారు యర్రంశెట్టి జయభరత్.

**విలువలను వారసత్వంగా అందించిన కుటుంబం**

పల్నాడు జిల్లా దేవరంపాడు అనే చిన్న గ్రామంలో జన్మించిన జయభరత్ చిన్ననాటి నుంచే విలువలతో పెరిగారు. ఆయన తండ్రి యర్రంశెట్టి రామారావు ప్రజలతో మమేకమై పనిచేసిన రాజకీయ నాయకుడు. ప్రజా సమస్యలపై స్పందించడం, అవసరమైన వారికి అండగా నిలవడం ఆయన స్వభావం. తల్లి తులసి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. విద్యతో పాటు మానవత్వాన్ని బోధించిన గొప్ప గురువు. “కులం కాదు. మతం కాదు. ప్రాంతం కాదు. మనిషే ముఖ్యం. ఎవరికి కష్టం వచ్చినా సహాయం చేయాలి. న్యాయం అందరికీ సమానంగా ఉండాలి” అనే మాటలు చిన్నప్పటి నుంచే జయభరత్ మనసులో నాటుకుపోయాయి. ఈవిలువలే నేడు ఆయన వ్యక్తిత్వానికి పునాదిఅయ్యాయి.

**న్యాయవృత్తి పట్ల చిన్నప్పటి నుంచే ఆసక్తి**

జయభరత్ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణకు మారుపేరు. పదో తరగతిలో 520 మార్కులతో ఫస్ట్ క్లాస్ సాధించి తన ప్రతిభను నిరూపించారు. తరువాత ఉన్నత విద్యను పూర్తిచేసిఏపీలాసెట్‌లోరాష్ట్రవ్యాప్తంగా 516వ ర్యాంకు సాధించారు. అనంతరం న్యాయ విద్యలో ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. అక్కడితో ఆగిపోలేదు. దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీమ్ కోర్టులో అడ్వకేట్‌గా నమోదు కావడం ఆయనజీవితంలోఅత్యంతగర్వకారణమైనమైలురాయిగా నిలిచింది.

**కళారంగంలో అవకాశాలు.కానీమనసున్యాయరంగంలో**

2017, 2018, 2019 సంవత్సరాల్లో టెలివిజన్ సీరియల్స్, సినిమా రంగంలో నటుడిగా తన ప్రతిభను చాటుకున్నారు. నటుడిగా మంచి అవకాశాలు వచ్చినప్పటికీ, సమాజంలో జరుగుతున్నఅన్యాయాలు, బాధితుల పరిస్థితులు, చట్టం తెలియక నష్టపోతున్న ప్రజలను చూసి ఆయన మనసు కలత చెందింది. ఆ సమయంలోనే జీవితంలోఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు పేరు కోసం నటుడిగా కాదు ప్రజల కోసం న్యాయవాదిగా జీవించాలని నిర్ణయించుకున్నారుఆ నిర్ణయమే ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది.

**తండ్రి మరణం కానీ ఆశయానికి కొత్త బలం**

మూడేళ్ల క్రితం తండ్రి యర్రంశెట్టి రామారావు మరణం జయభరత్ జీవితంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అయితే ఆ బాధను బలంగా మార్చుకున్నారు. ప్రజలకు సేవ చేయాలి” అని తండ్రి చూపిన మార్గాన్ని, “ప్రతి మనిషికి న్యాయం అందాలి” అని తల్లి నేర్పిన విలువలను జీవిత లక్ష్యంగా స్వీకరించారు.

**న్యాయం కోసం రాష్ట్రాల సరిహద్దులు దాటిన సేవ**

జయభరత్ సేవలు ఒక రాష్ట్రానికే పరిమితం కాలేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు (చెన్నై), మహారాష్ట్ర (నాగపూర్), గోవా, న్యూఢిల్లీ, కర్ణాటక, అస్సాం తదితర రాష్ట్రాల్లో అనేక కేసులు వాదించి బాధితులకు న్యాయం అందించారు. ప్రతి కేసును కేవలం ఒక ఫైల్‌గా కాకుండా, ఒక కుటుంబం భవిష్యత్తుగా భావించి వాదించడం ఆయన ప్రత్యేకత.

**పేదలకు అండగా నిలిచిన న్యాయవాది**

హైదరాబాద్‌లోని చైతన్యపురిలో తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, పేదలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తున్నారు. చాలామంది న్యాయం కోసం కోర్టుకు వెళ్లడానికి కూడా భయపడే పరిస్థితుల్లో, వారికి ధైర్యం చెప్పి చట్టపరమైన మార్గదర్శనం చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి అత్యల్ప ఫీజుతో సేవలు అందించడం ఆయన మానవత్వానికినిదర్శనం. ఆయన నమ్మకం ఒక్కటేన్యాయం ధనవంతుల హక్కు మాత్రమే కాదు ప్రతి భారత పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు.

**సుప్రీమ్ కోర్టు అడ్వకేట్‌గా గుర్తింపు**

దేశఅత్యున్నతన్యాయస్థానంలోఅడ్వకేట్‌గాసేవలందించడ ప్రతి న్యాయవాది కల. ఆ కలను నిజం చేసుకున్న జయభరత్, నేడు సుప్రీమ్ కోర్టు అడ్వకేట్‌గా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారు. చట్టంపై లోతైన అవగాహన, కేసులపై సమగ్ర అధ్యయనం, బలమైన వాదనలు, నిజాయితీ, నిబద్ధత ఆయన విజయానికి ప్రధాన కారణాలు.

**వరల్డ్ ఎక్సలెన్స్ రికార్డ్స్‌లో స్థానం**

సమాజ సేవ, న్యాయరంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా వరల్డ్ ఎక్సలెన్స్ రికార్డ్స్ లో కూడా ఆయన పేరు నమోదు కావడం ఆయన సాధించిన మరో గొప్ప విజయంగా నిలిచింది. ఇది వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదున్యాయం కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటానికి లభించిన అంతర్జాతీయ గుర్తింపు.

**జడ్జిగా సేవ చేయాలనే మహత్తర లక్ష్యం**

జయభరత్ ఆశయం కేవలం విజయవంతమైన అడ్వకేట్‌గా ఉండటం కాదు. భవిష్యత్తులో న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి, మరింత మంది జీవితాల్లో న్యాయం వెలుగులు నింపాలని ఆయన కల.

చట్టం ముందు అందరూ సమానమే అనే రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో చూపించాలనేది ఆయన జీవిత లక్ష్యం.

**వ్యక్తిత్వాన్ని నిర్వచించే విలువలు**

నిజాయితీ ఆయన బలం.
క్రమశిక్షణ ఆయన అలవాటు.
మానవత్వం ఆయన ఆభరణం.
న్యాయం ఆయన మతం.
సేవ ఆయన జీవన విధానం.
రాజ్యాంగం ఆయనకు పవిత్ర గ్రంథం.

**యువతకు స్ఫూర్తి**

చిన్న గ్రామం నుంచి వచ్చిన ఒక యువకుడు...తన ప్రతిభను నమ్ముకున్నాడు. కష్టపడ్డాడు. ఓడిపోలేదు. లక్ష్యాన్ని మార్చుకోలేదు. ప్రజల కోసం జీవించాలని నిర్ణయించుకున్నాడు. అలా నేడు దేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీమ్ కోర్టు అడ్వకేట్‌గా నిలబడ్డాడు. ఇది కేవలం యర్రంశెట్టి జయభరత్ విజయగాథ మాత్రమే కాదుప్రతి గ్రామీణ యువకుడికి, ప్రతి విద్యార్థికి, ప్రతి కలలు కనే యువతకు ఒక సందేశం పుట్టింది ఎక్కడ అనేది కాదు చేరుకోవాలనుకున్న శిఖరం ఎంత ఎత్తులో ఉందన్నదే ముఖ్యం

**ముగింపు**

సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ యర్రంశెట్టి జయభరత్ పేరు నేడు కేవలం ఒక న్యాయవాది పేరు కాదు. అది న్యాయంపై నమ్మకానికి ప్రతీక. సేవాభావానికి చిరునామా. కష్టపడి సాధించిన విజయానికి నిదర్శనం. పేదలకు అండగా నిలిచే మనిషికి నిర్వచనం. ఆయన అడుగులు న్యాయం వైపుసాగుతూనేఉన్నాయి. ఆయన కలలు సమాజ అభ్యున్నతిని లక్ష్యంగాచేసుకున్నాయి... ఆయన సేవలు ఇంకా ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపాలని, భవిష్యత్తులో న్యాయమూర్తిగా దేశ న్యాయ వ్యవస్థకు మరింత సేవ చేయాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు. న్యాయం కోసం పోరాటం ఆగదు... సేవ కోసం జీవితం ఆగదు అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ యర్రంశెట్టి జయభరత్ నిజంగా నేటి తరానికి ఒక స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం

## బిక్షాటనలో కనిపించిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన ఆపరేషన్ ముస్కాన్-12 బృందం




**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 30:**

ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమంలో భాగంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బిక్షాటన చేస్తూ కనిపించిన ఓ బాలుడిని అధికారులు రక్షించి, చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. ఈ నెల 28న మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న బాలుడిని పోలీసులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా గుర్తించి రక్షించారు. అనంతరం బాలుడి వివరాలను రంగారెడ్డి జిల్లా బాలల సంక్షేమ కమిటీకి తెలియజేశారు. ప్రారంభ విచారణలో బాలుడు తన కుటుంబానికి సంబంధించిన వివరాలు చెప్పలేకపోవడంతో, అతడిని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో తాత్కాలికంగా ఆశ్రయం కల్పించారు. ఆ తర్వాత వివిధ పోలీస్ స్టేషన్లలో బాలుడి వివరాలపై ఆరా తీయగా, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో 26-07-2026న నమోదైన మిస్సింగ్ కేసులోని బాలుడేనని నిర్ధారించారు. దీంతో ఆపరేషన్ ముస్కాన్-12 బృందం బాలుడి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, తల్లిదండ్రులను గుర్తించింది. అనంతరం చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసి, బాలల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కౌన్సెలింగ్ నిర్వహించిన తర్వాత అల్లాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సమక్షంలో బాలుడిని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా తమ కుమారుడిని క్షేమంగా అప్పగించిన ఆపరేషన్ ముస్కాన్-12 బృందం, మియాపూర్ పోలీసులు, బాలల సంరక్షణ శాఖ అధికారులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మియాపూర్ పోలీసులు కృష్ణయ్య, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు శ్రవణ్ కుమార్, దేవేంద్ర చారి, ఏహెచ్‌టీయూ సిబ్బంది షారూఖ్, విజయ్ భాస్కర్ రెడ్డి, మోతీలాల్, అనిల్ కుమార్, జహీదా తదితరులు, ఆపరేషన్ ముస్కాన్-12 బృంద సభ్యులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)....





**జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా జులై 30, తెలుగు జ్యోతి ప్రతినిధి:**

జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్సీ బాలుర (హాస్టల్)ను ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య)ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో తీవ్రమైన తాగునీటి సమస్య కారణంగా పలువురు విద్యార్థులు పాఠశాలకు హాజరు కాలేకపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. జిల్లా కలెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ అధికారులతో మాట్లాడి కొత్త బోరు మంజూరు చేయించారు. పనులు ప్రారంభించేందుకు సమయం పట్టే అవకాశం ఉండటంతో జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్‌తో కూడా మాట్లాడి, బోరు తవ్వకం పనులను అత్యవసరంగా చేపట్టాలని ఆదేశించారు. అలాగే హాస్టల్‌లో సుమారు 149 మంది విద్యార్థులు ఉండగా, సరిపడా వసతి లేక ఇరుకుగా పడుకోవడం, కొందరు గోడల అరలపై నిద్రించాల్సిన పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్‌తో చర్చించి, హాస్టల్‌లో ఉన్న (ఏ ఎస్ డబ్ల్యూ ఓ) కార్యాలయాన్ని పక్కనున్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కు మార్చి, ఆ స్థలాన్ని విద్యార్థుల వసతి కోసం వినియోగించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో విద్యార్థులకు సౌకర్యవంతమైన నిద్ర వసతి కల్పించే చర్యలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా, ఈ హాస్టల్‌కు చాలా కాలంగా వంటవాడు (కుక్) లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి డిప్యూటేషన్ లేదా బదిలీ ద్వారా వీలైనంత త్వరగా కుక్‌ను నియమించాలని సూచించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు, వసతి సౌకర్యాలను మెరుగుపరచడం, కుక్ నియామకానికి చర్యలు చేపట్టడం పట్ల విద్యార్థులు ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రాజకుమార్, హెచ్‌ఎం నాగేశ్వరరావు, కరుణాకర్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక



# జగ్గయ్యపేటలో ప్రభుత్వ భూములపై ఆరోపణలు...

**ఉన్నతాధికారులు స్పందించాలంటున్న స్థానికులు...**

జగ్గయ్యపేటఎన్టీఆర్ జిల్లా జులై 30 తెలుగు జ్యోతి ప్రతినిధి:



జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వానికి చెందిన విలువైన భూములపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.స్థానికుల కథనం ప్రకారం, పట్టణంలో ప్రభుత్వ భూములకు సంబంధించిన పలు అంశాలు వెలుగులోకి వస్తున్నా, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆస్తులు రక్షణ లేకుండా పోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.ప్రజా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములపై ఉన్న రికార్డులను పరిశీలించి, ఎక్కడైనా అక్రమ ఆక్రమణలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే, రెవెన్యూ, మున్సిపల్ మరియు ఇతర సంబంధిత శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల అధికారిక స్పందన ఇంకా వెలువడలేదు. అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉచిత పంట బీమాను పునరుద్ధరించాలి...

**కౌలు రైతులకు కూడా 'అన్నదాత సుఖీభవ' వర్తింపజేయాలి...**
**జగన్ ప్రభుత్వ తరహాలోనే ఉచిత పంట బీమా అమలు చేయాలి -- తన్నీరు నాగేశ్వరరావు**

పెనుగంచిప్రోలు ఎన్టీఆర్ జిల్లా,జూలై 30 తెలుగు జ్యోతి ప్రతినిధి:





రాష్ట్ర ప్రభుత్వం రైతులపై అదనపు ఆర్థిక భారం మోపకుండా గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అమలు చేసిన విధంగానే ఉచిత పంట బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అలాగే కౌలు రైతులకు కూడా' అన్నదాత సుఖీభవ' పథకాన్ని వర్తింపజేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.పెనుగంచిప్రోలు మండలంలోని పత్తి పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల తరఫున పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించి, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు అదే సీజన్‌లో పరిహారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేదని గుర్తు చేశారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులే పంట బీమా ప్రీమియం చెల్లించాలని నిర్ణయించడం వల్ల చిన్న, సన్నకారు రైతులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు, సాగు ఖర్చుల పెరుగుదల, ఎరువుల కొరత వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో బీమా ప్రీమియం కూడా రైతులే భరించాలనడం అన్యాయమన్నారు.పంట నష్టపోతే తగిన పరిహారం అందుతుందనే నమ్మకం కూడా రైతుల్లో లేకపోవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారిపై అదనపు భారం మోపడం సరికాదన్నారు.అలాగే, భూమి కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలు రైతులను కూడా 'అన్నదాత సుఖీభవ' పథకంలో చేర్చి ప్రభుత్వ సహాయాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్నదాతలందరికీ సమాన న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు.గతంలో జగన్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉచిత పంట బీమా, సకాలంలో పరిహారం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిందని, అదే విధానాన్ని తిరిగి అమలు చేయాలని తన్నీరు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల సేవలకు ఘన సన్మానం

తెలుగు జ్యోతి హైదరాబాద్, జూలై 30 (న్యూస్):






ఈఎస్ఐ హాస్పిటల్‌లో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా 40 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన శ్రీమతి జె. సద్గుణకు టి.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఈఎస్ఐ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం హబ్సిగూడలోని కినారా గ్రాండ్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, శ్రీమతి సద్గుణ అందించిన సేవలను కొనియాడి, వారి పదవీ విరమణ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షుడు శ్రీ కోలా వాసు, సలహాదారు శ్రీ ఎస్.ఎన్. మొహతాదా, ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ ఘౌసుద్దీన్ జాఫ్రీ, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ పి. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీ టి. శ్రీనివాస్, శ్రీ సి. సత్యనారాయణ, శ్రీ జి. వంశీధర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీమతి కె. చందన, కార్యవర్గ సభ్యులు శ్రీ జె. క్రాంతి కుమార్, శ్రీ అఖిలన్, శ్రీ జయంత్, శ్రీ ఎన్. యాదగిరి, శ్రీ ఎం. శరత్ చంద్రతో పాటు యూనియన్ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ పొందిన శ్రీమతి సద్గుణను ఘనంగా సన్మానించారు.

# వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ గడ్డ మీది సత్యనారాయణ మాతృమూర్తికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాళి.

తెలుగు జ్యోతి దినపత్రిక 30 జులై సంగారెడ్డి ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామం మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీద సత్యనారాయణ వారి మాతృమూర్తి శ్రీమతి పార్వతమ్మ పరమ వధించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ వారి స్వగృహానికి వెళ్లి పార్వతమ్మ మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గడ్డమీద సత్యనారాయణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు. పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చిక్కుల మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్ ,గొల్ల నవీన్ తదితరులు ఉన్నారు.

# తిమ్మాపూర్ లో కళ్యాణి మోటార్స్‌లో నూతన బ్రెజ్జా వాహన మోడల్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**పాల్గొన్న మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, సీఐ నరసయ్య,**

తెలుగు జ్యోతి న్యూస్‌షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 30:

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో ఉన్న కళ్యాణి మోటార్స్‌లో గురువారం నూతన బ్రెజ్జా వాహన మోడల్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నూతన బ్రెజ్జా వాహనాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో అధిక ప్రయోజనాలు, అత్యాధునిక సాంకేతికత, మెరుగైన భద్రతా ప్రమాణాలు కలిగిన వాహనాలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆటోమొబైల్ రంగం మరింత నాణ్యమైన సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీఐ నర్సయ్య, రాయికల్ శ్రీనివాస్, మక్తగూడ గ్రామ సర్పంచ్ శ్రీరాములు, లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ అశోక్, తుపాకుల శేఖర్, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, కళ్యాణి మోటార్స్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీవో నం. 641ను వెంటనే రద్దు చేయాలి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య**





తెలుగు జ్యోతి న్యూస్
షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 30:

కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వెంటనే నిలిపివేయడంతో పాటు, దానికి సంబంధించిన జీవో నం. 641ను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో సుమారు 40 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ వల్ల వ్యవసాయం దెబ్బతినడం, భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం, పర్యావరణానికి తీవ్ర నష్టం, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ జీవో నం. 641ను రద్దు చేసి, సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు వెల్లడించారు.

# జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య పరిష్కారానికి,హెల్త్ కార్డుల సాధనకు కృషి.

టీయూడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి.
జిల్లాలో నంబర్ వన్ యూనియన్ గా టీయూడబ్ల్యూజే.........
మండల స్థాయిలో కమిటీలు...... జర్నలిస్ట్ సమస్యలపై రాజీలేని పోరాటం..... జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ.
బాలాపూర్ మండల కమిటీ కార్యవర్గం ఎన్నిక.
అధ్యక్షులుగా కె.మహిపాల్ రెడ్డి (ఈనాడు)..
ప్రధాన కార్యదర్శిగా ఎస్ .జయంత్ (నవతెలంగాణ).

తెలుగుజ్యోతి, హైదరాబాద్ జులై 30:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సీటిలో జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇండ్ల స్థలాలలో మొదటి ప్రాధాన్యత రంగారెడ్డి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అవకాశాలు కల్పించాలని టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి కోరారు. గురువారం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ కేంద్రంలో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజె (ఐజేయు) బాలాపూర్ మండలం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారత్ ఫ్యూచర్ సీటిలో హైద్రాబాద్ ప్రాంత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నందున, అదే ప్రాంతంలో ఉన్న రంగారెడ్డి జిల్లాలోని గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న అర్హులైనవారందరికి కుడా ఇండ్ల స్థలాలను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కార్పొరేట్ అసుపత్రుల్లో పనిచేసే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్



శ్రీనివాస్ రెడ్డితో సహ టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ కృషి చేస్తున్నారని దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు, యూనియన్ ద్వారా గతంలో హెల్త్ ఫాలసీ గడువు ముగిసిందని త్వరలోనే యూనియన్ సభ్యులందరికి 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం త్వరలో కల్పించనున్నట్లు హామి ఇచ్చారు. ఆరోగ్యభీమా, జీవిత భీమా గ్రూపులవారిగా చేసుకునేలా ప్రయత్నాలు కోనసాగించాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజె రాజీలేని పోరాటం చేస్తుందని టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్శకా ర్యదర్శులు సలీంపాషా, మేకల సత్యనారాయణలు అన్నారు.జిల్లాలోని అన్నీ మండల, నియోజకవర్గ కమిటీలు వేసి నంబర్ వన్ యూనియన్ గా టీ యూ డబ్ల్యూ జే నిలుస్తుందన్నారు. అన్నీ ప్రధాన పత్రికలు, చానళ్ళ రిపోర్టర్లతో పాటు సీనియర్ జర్నలిస్ట్ లు ఉన్న ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే మాత్రమే అన్నారు.జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలపై తమ సంఘం నిరంతరం పనిచేస్తుందని అందులో భాగంగా అర్హులైన జర్నలిస్టులకు, అక్రిడిటేషన్ కార్డులు. హెల్త్ కార్డులు అందెలా కృషిచేస్తున్నామన్నారు.

అనంతరం బాలాపూర్ మండలం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే బాలాపూర్ మండలం నూతన కమిటీ కార్యవర్గం అధ్యక్షుడు కె.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.జయంత్, కోశాధికారి సి.శ్రావణ్ కుమార్ ప్రధాన సలహాదారులు అనంతుల శ్రీనివాస్, సలహాదారులు ఎం. భుజంగారెడ్డి, ఎండి.నిజాముద్దీన్, భూపాల్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్ గౌడ్, ఏం.అమరేశ్వర్ రెడ్డి, ఆర్.రమేష్, సంయుక్త కార్యదర్శులు జి.శ్రీనివాస్, బొల్లంపల్లి రాంబాబు, కే.శ్రావణ్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జిల్లాకార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మాజీ జిల్లా అధ్యక్షులు ఆనంతుల శ్రీనివాస్,జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు పాండు యాదవ్,ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు నర్సింహా, సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, బొల్లంపల్లి ఆంజనేయులు, సూర్యనారాయణ, ఈసీ సభ్యులు సురేందర్, జంగయ్య, శేఖర్, కృష్ణ, రాజ్ కుమార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని జర్నలిస్టుల హక్కుల రక్షణకు స్థానిక కమిటీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.వివిధ పత్రికల విలేఖరులు, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే బాలాపూర్ మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన వీర భద్రియ సేవా సంస్థ..







తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక జులై 30
కొండాపూర్ ప్రతినిధి.

కొండాపూర్, మండలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడం లక్ష్యంగా వీరభ ద్రియ సేవా సంస్థ విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లను అందజేస్తుందని సేవా సంస్థ సలహాదారులు సిహెచ్ దశరథ్ అన్నారు. గురువారం కొండాపూర్ మండల పరిధిలోని శివన్న గూడెం సర్పంచ్ వినోద్ నాయక్, గంగారం సర్పంచ్ సరిత అశోక్, గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు, మహమ్మదాపూర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి చిన్నారులకు వీరబద్రియ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ డ్రెస్ లను పంపిణీ చేశారు. శివన్నగూడ సర్పంచ్ వినోద్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు సేవా సంస్థ ద్వారా నిర్వహించడం అభినందనీయమన్నారు. సేవా సంస్థ గౌరవ సలహాదారులు దశరథ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడానికి తమ సంస్థ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను చేసి అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరిస్తున్న రామ్ రెడ్డికి కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ూ. వెంకయ్య, ఉపాధ్యాయులు సంజీవులు, రామకృష్ణ, అనిల్ కుమార్ ,ఆనంద్, సి ఆర్ పి వరలక్ష్మి, ఆయాలు శాంతమ్మ, బాలమ్మ, పద్మ, లక్ష్మి, గ్రామస్తులు టీ దుర్గయ్య, నాయకులు అజీజ్, వినోద్ లు పాల్గొన్నారు.

# రాజీవ్ పార్క్ అభివృద్ధిలో నలుగురు ముఖ్య మంత్రుల పాత్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.









తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక
జులై 30 సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో నీ రాజీవ్ పార్క్ అభివృద్ధి వెనకాల నలుగురు ముఖ్యమంత్రిల సహకారం ఉందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి తెలిపారు. గురువారం రాజీవ్ పార్కును సందర్శించిన ఆయన అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పార్కులో ఏర్పాటుచేసిన ఆధునిక వ్యాయామ పరికరాలు, ఫౌంటెన్ పునరుద్ధరణ పనులు, ఇతర సౌకర్యాలను పరిశీలించిన జగ్గారెడ్డి. పనుల నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జగ్గారెడ్డి తో పాటు, తోపాజి అనంత కిషన్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఎస్.కె షఫీ ఆఫీస్ సంగారెడ్డి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జార్జ్ , కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, బొంగుల రవి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ .పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గంగేరి శ్రీనివాస్, పట్టణ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలపై అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి



మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం
ఈ నేపథ్యంలో ముందస్తు చర్యలు ముమ్మరం చేయాలి
జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం నాటికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. గోదావరి వరద పరిస్థితులు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరిలో నీటి ప్రవాహం నిరంతరం పెరుగుతున్నందున పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అవసరమైతే మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు.లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను గుర్తించి అవసరమైతే ముందుగానే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు విద్యుత్ పారిశుద్ధ్యం మరుగుదొడ్లు ఆహారం వైద్య సేవలు తాత్కాలిక వసతి తదితర అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. వృద్ధులు చిన్నారులు గర్భిణీలు దివ్యాంగులకు అవసరమైన ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మత్స్యశాఖ అధికారులు గజ ఈతగాళ్లు బోట్లు లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక శాఖ పోలీసు రెవెన్యూ వైద్య ఆరోగ్య పంచాయతీరాజ్ విద్యుత్ తదితర శాఖలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.గోదావరి స్నాన ఘాట్లు పర్యాటక ప్రాంతాలు నది తీర ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలు నదిలోకి వెళ్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ నిరంతర బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. గోదావరి ప్రవాహం తగ్గే వరకు నదిలో చేపల వేట పడవల రాకపోకలు అనవసరంగా నది వద్దకు వెళ్లడాన్ని నియంత్రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించాలని వరద పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు జిల్లా నియంత్రణ కేంద్రానికి అందించాలని ప్రజల ప్రాణ ఆస్తి రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని ముందస్తు చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

## నూతన సీఐ వీరబాబుకు ఘన సన్మానించిన సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్



తెలుగు జ్యోతి న్యూస్షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 30:

నందిగామ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ వీరబాబును నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో తాళ్లగూడెం గ్రామ సర్పంచ్ సట్లపల్లి గోవింద్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ వీరబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నందిగామ మండలంలో ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విధులు నిర్వర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, బండోనీగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పశువుల బుచ్చయ్య, తాళ్లగూడెం కాంగ్రెస్ నాయకులు సట్లపల్లి మల్లేష్ గౌడ్, కుడుముల యాదయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యుడు కందాడ రాజేందర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం

ప్రభుత్వ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026పై రాజ్యసభలో తీవ్ర వాగ్వాదం జరిగింది. చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కంటే రాజకీయాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందని ఆరోపించారు. ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జి జరిగిందని ఖర్గే ఆరోపించారు. ఢిల్లీ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోనే పనిచేస్తాయని గుర్తు చేశారు. ఆ శాఖ అనుమతి లేకుండా ఇలాంటి చర్యలు జరిగే అవకాశం లేదని అన్నారు.

# కూరగాయల సాగును ప్రోత్సహించండి




-మొదటిపేజీ తరువాయి

సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ల పరిసర ప్రాంతాల్లో కూరగాయల ఆర్గానిక్ పద్ధతిలో సాగును ప్రోత్సహించాలని, అక్క డ పండే తాజా కూరగాయలను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి కిచెన్లకు సరఫరా చేసే వ్యవస్థను అభివృద్ధి చేయా లని సూచించారు. దీంతో రైతులకు గిట్టు బాటు ధర లభించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన, తాజా ఆహారం అందుబాటులోకి వస్తుందన్నారు. గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ముఖ్యమంత్రికి ఎల్‌నినో పరిస్థితుల ప్రభావం, వ్యవసాయంపై దాని ప్రభావం, తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై డాక్టర్ చిన్నారెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల కమిటీ నివేదికను సమరి?పంచింది. ఈ సందర్భంగా కమిటీ చేసిన సిఫార్సులపై సీఎం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతుల ఆదాయానికి భరోసా కలి?పంచడంతోపాటు ఆహార భద్రతను కాపాడే విధంగా కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక

ప్రతి గ్రామానికి ప్రత్యేక అత్యవసర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కమిటీ సూచించింది. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో 32 లక్షల ఎకరాల్లో వరి, సాగు తగ్గిందని, అందుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను ప్రోత్సహించాలని కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఆయా ప్రాంతాల భూస్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను బట్టి పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని పేర్కొంది. ఈ పంటలకు అవసరమైన విత్తనాలను 75% సబ్సిడీపై అందించడంతో పాటు, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే రైతులకు కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని సిఫార్సు చేసింది. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రత్యేకంగా ప్రోత్సహించాల ని పేర్కొంది. నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమీకృత కూరగాయల ఉత్పత్తి కేంద్రాలను అభివృద్ధి చేయాలని తెలిపింది.

### పశుగ్రాసం, డెయిరీపై దృష్టి

వ్యవసాయంతోపాటు పశుసంవర్ధక రంగాన్ని కూడా బలోపేతం చేయాలని కమిటీ సూచించింది. పశుగ్రాస విత్తనాలను సబ్సిడీపై అందించి పశుగ్రాస సాగును పెంచాలని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త డెయిరీ యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించాలని సిఫార్సు చేసింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సూచనలు అందించాలని, ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల నిర్వహణపై ప్రత్యేక సలహాలు ఇవ్వాలని సూచించింది. ఆయా బృందాలు పంటల పరిస్థితి, నీటి లభ్యత, రైతుల సమస్యలను నిరంతరం పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని పేర్కొంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### రూ.803 కోట్లతో కార్యాచరణ

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, సాగునీరు తదితర రంగాలకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ ప్రణాళిక అమలుకు సుమారు రూ.802.92 కోట్ల నిధులు అవసరమని కమిటీ అంచనా వేసింది. సీఎంకు నివేదిక సమర్పించిన అనంతరం జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల నష్టాన్ని తగ్గించడం, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం, పశుగ్రాస భద్రత, ఉద్యాన పంటల విస్తరణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలకు నివేదికలో ప్రాధాన్యం ఇచ్?చనట్లు తెలిపారు. జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలమట్టం తగ్గడంతో నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటలకు బదులుగా కందులు, పెసలు, మినుములు, మొక్కజొన్న, జొన్న, సజ్జలు, రాగులు, నూనెగింజలు, కూరగాయలు, పశుగ్రాస పంటలను గ్రామాల వారీ కార్యాచరణతో ప్రోత్సహించాలన్నారు.

# తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు




-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. స్థలం లేని వారికి సొంతింటి కలను నెలవేర్చడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని హౌసింగ్ బోర్డు వీసీ వి.పి.గౌతమ్ తెలిపారు. ఈ పథకంపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న వదంతులను నమ్మొద్దని ఆయన వివరించారు. దీని వల్ల ఇతర పథకాలు, ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వి.పి.గౌతమ్ హెచ్చరించారు.

### రూ.5 లక్షల సబ్సిడీతో

ఈ పథకం కింద ప్రతిపాదించిన ఫ్లాట్లు ఒక బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో సుమారు 525 చ.అడుగుల విస్తీర్ణంతో నిర్మిస్తారు. ఒక్కో ఫ్లాట్ ఖరీదు రూ.40-60 లక్షల వరకు ఉంటుందని, ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీతో పాటు అన్ డివైడెడ్ షేర్ కింద 20-25 గజాల స్థలాన్ని కూడా లబ్ధిదారుని పేరిట రిజిస్ట్రేషన్ చేపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో తెలిపారు. లబ్ధిదారుడు కేవలం రూ.6 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

### సందేహాల నివృత్తికి హెల్ప్‌లైన్ నంబర్

క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్స్‌పై వస్తున్న సందేహాల నివృత్తికి ప్రత్యేక కాల్ సెంటర్, హెల్ప్‌లైన్ నంబర్‌ను ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్నా మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా 040-24603572 నంబర్‌కు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఫోన్ చేసి అధికారిక సమాచారాన్ని తెలుసుకోవచ్చు. దీని ద్వారా పథకంపై ప్రజల్లో ఎలాంటి గందరగోళం, అపోహలు లేకుండా దరఖాస్తు విధానం, అర్హతలు, అవసరమైన పత్రాలు, చెల్లింపులు, కేటాయింపు విధానం తదితర విషయాలపై సమగ్ర సమాచారాన్ని అందిస్తారు.

### నిబంధనలు ఇవే

దరఖాస్తుదారుల సౌకర్యార్థం తెలుగు , హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషలలో సమాచారం తెలియజేస్తారు. ప్రభుత్వం నుంచి సరైన సమాచారం అందించేందుకు ఈ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని కొద్దిరోజుల క్రితం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దరఖాస్తుదారు క్యూర్ పరిధిలో పదేళ్లుగా నివాసం ఉండాలని, దరఖాస్తుదారు లేదా కుటుంబానికి ఓఆర్ఆర్(ఔటర్? రింగురోడ్డు), క్యూర్ పరిధిలో సొంత ఇల్లు లేదా ఫ్లాట్ ఉండకూడదని, ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు, ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయింపు ఉంటుందని మంత్రి పొంగులేటి గతంలో తెలిపారు.

### ఆన్‌లైన్ పోర్టల్, వాట్సప్ ద్వారా దరఖాస్తు

క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ఫస్ట్? ఫేజ్?లో 16 నియోజకవర్గాలలో 7680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపనున్నారు. ఏ నియోజకవర్గానికి చెందిన ప్రజలు అదే నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి గతంలో తెలిపారు. దరఖాస్తు దారులు ఎలాంటి విష ప్రచారాలను నమ్మవద్దని మీ సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్,వాట్సప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కోరుతున్నారు. దరఖాస్తు సమయంలో రూ.10 వేలు చెల్లింపునకు యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్‌ను మాత్రమే ఉపయోగించాలని, ఒక వేళ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకపోతే తిరిగి అదే ఖాతాకు ఆ మొత్తం వాపసు అవుతుందన్నారు.

# ఫార్ములా-ఈ కేసు కోర్టుకు హాజరుకానున్న కేటీఆర్

ఫార్ములా ఈ కార్ రేస్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఫార్ములా ఈ-కారు రేసు కేసు విచారణలో భాగంగా మాజీ మంత్రి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరుకానున్నారు. ఈ కేసులో ట్రయల్ ప్రారంభం కానుండటంతో కోర్టు ఆదేశాల మేరకు ఆయన వ్యక్తిగతంగా హాజరవుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందనేది ప్రధాన ఆరోపణ. క్యాబినెట్ అనుమతి లేకుండానే రూ.55 కోట్ల ప్రభుత్వ నిధులను యూకేకు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్?ఈఓ) సంస్థకు బదిలీ చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏసీబీ దర్యాప్తు చేపట్టి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఈ ఆరోపణలను కేటీఆర్ పూర్తిగా తోసిపుచ్చారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులను తెచ్చిందని విమర్శించారు.

ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రి ఉన్న కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా (ఏ1) పేర్కొన్నారు. ఈ కేసులో అప్పటి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ (ఏ2), హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి (ఏ3) లతో పాటు క్రీడా కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు (ఏ4), ఎఫ్ఈఓ ప్రతినిధి అల్బెర్టో లాంగో (ఏ5)లను కూడా నిందితులుగా చేర్చారు.

### జైల్లో పెట్టాలని చూస్తున్నారు

ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్? ఇప్పటికే ఏసీబీ విచారణకు పలుమార్లు హాజరయ్యారు. గతంలో విచారణకు హాజరైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ చట్టాలపై ఉన్న గౌరవంతో విచారణకు వెళ్లానని ఆయన వివరించారు. ఒకటే ప్రశ్నను ఏసీబీ అధికారులు తిప్పి తిప్పి అడిగారని, అసలు ఈ కేసులో అవినీతి ఎక్కడ ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులని తానే ప్రశ్నించినట్లుగా కేటీఆర్ చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో జైలుకెళ్లినందుకు, తమను కూడా జైల్లో పెట్టాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.

### కోర్టు సమన్లు

ఈ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్‌తో పాటు మిగిలిన నిందితులకు నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు మే 14న సమన్లు జారీ చేస్తూ జూలై 31న కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది.



ట్రయల్‌లో ఇది తొలి విచారణ కావడంతో నిందితులంతా తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంది.

### న్యాయపరమైన ప్రక్రియ

గతంలో ఈ కేసులో ఎవరూ అరెస్టు కాకపోవడంతో, రేపటి విచారణలో కోర్టుకు వ్యక్తిగత పూచీకత్తు, పర్సనల్ బాండ్ సమర్పించే ప్రక్రియను నిందితులు పూర్తి చేయాల్సి ఉంటుంది.

## కృష్ణా, గోదావరి పరవళ్లు



-మొదటిపేజీ తరువాయి

గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయంలో నీటిమట్టం 827.26 అడుగులకు చేరగా నిల్వలు 46.82 టీఎంసీలకు పెరిగాయి. ప్రాజెక్టు నిండాలంటే మరో 168 టీఎంసీల నీరు అవసరం. పశ్చిమ కనుమల్లో విస్తారంగా వర్షాలు కొనసాగుతుండటంతో కృష్ణా ప్రధాన పాయ నుంచి కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ప్రవాహం పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 82,111 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, 1.1లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలుతున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.1 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా, 1.11 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మహారాష్ట్రలోని ఉజ్జయినీ జలాశయానికి 33,803 క్యూసెక్కుల వరద వస్తుండగా, 31,600 క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. దీంతో పైమూడు జలాశయాలకు దిగువన తెలంగాణలో ఉన్న జూరాల ప్రాజెక్టుకు 94,733 క్యూసెక్కుల వరద పోటెత్తింది. ప్రాజెక్టు గరిష్ట నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, 7.66 టీఎంసీల నీటిని నిల్వ చేస్తూ 85,421 క్యూసెక్కుల నీటిని 12 గేట్లు, విద్యుత్ కేంద్రం ద్వారా దిగువ వదులుతున్నారు. ఇక కృష్ణా ప్రధాన ఉపనది తుంగభద్రలో నిలకడక వరద కొనసాగుతోంది. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లోకి 14,922 క్యూసెక్కుల నీరు చేరుతుండగా..గరిష్ట నిల్వ సామర్థ్యం 105.79 టీఎంసీలకుగాను 36.04 టీఎంసీలకు నిల్వలు చేరాయి. జూరాల నుంచి విడుదల చేస్తున్న వరద శ్రీశైలం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండడంతో నిల్వలు క్రమంగా పెరుగుతున్నాయి. దిగువన ఉన్న నాగార్జునసాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా ప్రస్తుతం 136.99 టీఎంసీల నిల్వలున్నాయి.

### ఎగువ గోదావరిలో....

మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో ఎగువ గోదావరిలో క్రమంగా వరద పెరుగుతోంది. దిగువ పరీవాహకంలోని ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తారం వర్షాలు కురుస్తుండడంతో వాగులు, వంకల్లో వరద ఉధృతమవుతోంది. గోదావరిపై మహారాష్ట్రలో ఉన్న జైక్వాడి ప్రాజెక్టులోకి 33,328 క్యూసెక్కుల వరద చేరుతుండడంతో గరిష్ట సామర్థ్యం 102.73 టీఎంసీలకు గాను 79.79 టీఎంసీలకు నిల్వలు పెరిగాయి. ఉపనది సింగూరులో వరద ప్రారంభం కాకపోవడంతో రాష్ట్రంలోని సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులకు ఇంకా వరద ప్రారంభం కాలేదు. ఎగువ గోదావరిపై ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 75,432 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో 80.5 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికి గానూ 21.51 టీఎంసీలకు నిల్వలు చేరాయి. మరో ఉపనది కడెంపై ఉన్న కడెం ప్రాజెక్టుకు 1.44 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో 4.7 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికి గాను 1.91 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 16 గేట్లు ఎత్తడం ద్వారా 1.48 లక్షల క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కడెం నుంచి 1.56 లక్షల క్యూసెక్కులు, గోదావరి నుంచి 2.07 లక్షల క్యూసెక్కులు కలిపి మొత్తం 3.63 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో 20.18 టీఎంసీల గరిష్ట నిల్వ సామరాథ్యనికి గాను 19.09 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ నంది పంప్‌హౌస్ ద్వారా 15,750 క్యూసెక్కుల నీటిని మిడ్‌మానేరుకు తరలిస్తున్నారు. ప్రాజెక్ట్‌లోని 62 గేట్లలో 15 గేట్లు ఎత్తి 1.57 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. గోదావరి--ప్రాణహిత నదుల సంగమ స్థలం వద్ద నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌లోకి ప్రాణహిత నుంచి 2.12 లక్షల క్యూసెక్కుల వరద రాగా, వచ్చిన వరదను వచ్చినట్టు కిందకు విడుదల చేస్తున్నారు. ప్రాణహితకు ఇంద్రావతి ప్రవాహం తోడు కావడంతో దిగువన ఉన్న సమ్మక్క బరాజ్‌కు 8.05 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో వచ్చిన వరదను వచ్చినట్టు కిందకు విడుదల చేస్తున్నారు. సీతమ్మసాగర్ బరాజ్‌కు 3.8 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండంతో వచ్చింది వచ్చినట్టు విడుదల చేస్తున్నారు. ప్రాణహిత, ఇంద్రావతి వరదెత్తిన నేపథ్యంలో శుక్రవారం నాటికి భద్రాచలం వద్ద వరద 10 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశముంది.

## 2034 వరకు నేనే ముఖ్యమంత్రి

-మొదటిపేజీ తరువాయి

చేసి వచ్చిన ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడారు. ఈసందర్భంగా ఆయా దేశాల్లో తమ అనుభవాలను ఉపాధ్యాయులు పంచుకున్నారు. అక్కడ అవలంభిస్తున్న విధానాలు, అవి మన రాష్ట్రంలో అందిపుచ్చుకునేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి పన్నెండో తరగతి వరకు విద్యార్థులకు ప్రపంచజ్ఞానం నేర్పాలన్నారు. తాను మిడిల్ క్లాస్ అని తెలిపిన సీఎం, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఏం చేస్తారని ఎవరైనా ప్రశ్నిస్తే తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతా అని జవాబు ఇవ్వాలని అందుకు తానే ఉదాహరణ అని అభివర్ణించారు. ఆస్తులు లేకపోవటం వెనకబాటు తనం కాదని విద్య లేకపోవటమే అసలైన వెనకబాటు తనాని కి కారణం అని తాము చేపట్టిన సామాజిక, ఆర్థిక , విద్యా, ఉపాధి, కుల సర్వేలో తేలిందని వివరించారు.

### విద్యార్థుల భవిష్యత్ కోసమే విద్యాశాఖ తీసుకున్నా

అధికారం, ఓట్లు ఎక్కువగా ఇచ్చే శాఖలపైనే సాధారణంగా అందరికీ మక్కువ ఉంటుందని ఓట్లు రావని తెలిసినా విద్యార్థుల భవిష్యత్తు, సమాజంలో మార్పు కోసమే తాను విద్యా శాఖ తీసుకున్నానని సీఎం పేర్కొన్నారు. ప్రపంచంతో తెలంగాణ విద్యార్థులు పోటీ పడాలన్నదే లక్ష్యమన్నారు. అయితే కొందరు విద్యాశాఖకు మంత్రి లేదని త్వరగా ఆ శాఖకు ఓ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారన్న సీఎం, అయితే ఏ కారణంతో తాను విద్యాశాఖకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. గవర్నమెంట్ స్కూల్స్ లో చేరుతున్న వారి సంఖ్య పెంచినందుకా? లేక విద్యార్థులకు అల్పాహార పథకం తీసుకువచ్చినందుకు రాజీనామా చేయాలా అని మండిపడ్డారు. "ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార బాధ్యతలను నేనే తీసుకుంటా. పిల్లల సమస్యలపై ఉపాధ్యాయసంఘాలు నాతో కొట్లాడాలి. ఐఏఎస్?లను బదిలీ చేయడం చాలా తేలిక, ఉపాధ్యాయులను బదిలీ చేయడం మాత్రం అంత సులభంకాదు. దేశానికి విద్య, వైద్యంలో నాయకత్వాన్ని తెలంగాణ నుంచి ఎందుకు ఇవ్వలేం. మండలాల్లో విద్యాభివృద్ధికి ఏం కావాలో ఉపాధ్యాయులు సలహాలు, సూచనలు ఇవ్వండి. టీచర్ల సలహాలను తీసుకుని అధికారులు అమలు చేస్తారు" 2034 వరకు తెలంగాణ తానే సీఎంగా ఉంటానన్న రేవంత్ రెడ్డి రానున్న ఐదేళ్లపాటు ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలనికోరారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం కష్టపడాలని ఉపాధ్యాయుల సమస్యలను తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని భవిష్యత్తులోనూ వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడు కట్టుబడి ఉంటామన్నారు.

మండల స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు మండలం ఒక యూనిట్ గా డిసెంబర్ నాటికి ఉపాధ్యాయ సంఘాలు, ఎంఈఓలు నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఇందుకోసం ఓ వెబ్ సైటని ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఏటా పది నుంచి 15 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని విదేశాలకు పంపి అక్కడి విధానాలను అధ్యయనం చేయిస్తామని సీఎం పేర్కొన్నారు. జర్మనీ, ఫిన్లాండ్ దేశాల్లో ఉపాధ్యాయులు పరిశీలించిన అంశాలు, అక్కడ చేసిన అధ్యయనం విద్యార్థులకు ఉపయోగపడాలని సీఎం ఆకాంక్షించారు. ఇకనుంచి ప్రతి ఏటా పది నుంచి 15 మంది ఉపాధ్యాయులకు ఈ తరహా అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్ల పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉండాలని కోరారు.

# ప్రతి రోజు సాయంత్రం చందానగర్‌లో విజిబుల్ పోలీసింగ్

"నేను సైతం" కార్యక్రమానికి ప్రజల సహకారం కోరిన పోలీసులు

చందానగర్, జూలై 30:

పోలీస్ కమిషనర్ (సీపీ) ఆదేశాల మేరకు చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఆరు ప్రత్యేక బృందాలతో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పరిధిలోని వివిధ వ్యాపార సంస్థలను సందర్శించి, షాపుల యజమానులతో సమావేశమై భద్రతా చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో పాటు, "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా షాపు ఎడమ, కుడి, ఎదురుగా ఉన్న



ప్రాంతాలు స్పష్టంగా కవర్ అయ్యేలా అదనంగా మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. అదేవిధంగా ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాలను జియో-ట్యాగింగ్ చేసి నమోదు చేస్తున్నారు. ఇంకా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయని వ్యాపారులకు నోటీసులు అందజేస్తూ, వీలైనంత త్వరగా కెమెరాలు



ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, దర్యాప్తు మరింత సమర్థవంతంగా సాగేందుకు ఈ కార్యక్రమం ప్రతిరోజూ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యాపారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని చందానగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఓపెన్ నాలాలో పడిన బాలయ్య కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు

ఓపెన్ నాలాల భద్రతపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూలై 30:

శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ నారాయణ ఎస్టేట్స్ వద్ద మంగళవారం రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య బాలయ్య అనే వ్యక్తి ఓపెన్ నాలాలో పడి గల్లంతైన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఘటన జరిగి రెండు రోజులు గడిచినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు తెలంగాణ రక్షణ సేన నాయకులు గాలింపు చర్యల్లో పాల్గొని బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన నాయకులు



మాట్లాడుతూ, నగరంలో ఉన్న ఓపెన్ నాలాలు, ప్రమాదకర డ్రైనేజీల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వర్షాకాలంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఓపెన్ నాలాలను మూసివేయడం, రక్షణ గోడలు నిర్మించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. గల్లంతైన బాలయ్య కోసం గాలింపు చర్యలను మరింత వేగవంతం చేసి, భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు జరగకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను తెలంగాణ రక్షణ సేన నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ చారి, షేక్ అస్లాం, మురుగేషన్, సలాం తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై మియాపూర్‌లో అత్యవసర సమీక్ష

వరద పరిస్థితులు, సహాయక చర్యలపై అధికారులతో సమావేశమైన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

గల్లంతైన బాలయ్య కోసం గాలింపు కొనసాగుతుంది.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

తెలుగుజ్యోతి మియాపూర్, జూలై 29:

భారీ వర్షాల నేపథ్యంలో ఏర్పడిన వరద పరిస్థితులు, ముందస్తు ఏర్పాట్లు, సహాయక చర్యలపై మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డీసీలు సేవా ఇస్లావత్, శ్రీనివాస్, సీఎంసీ ఇంజినీరింగ్ విభాగం, హైడ్రా, పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, జలమండలి అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ



వర్షాల సమయంలో మ్యాన్‌హోల్‌లో పడి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రమాదకర ప్రాంతాల్లో వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గల్లంతైన బాలయ్య కోసం గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. ప్రతి మ్యాన్‌హోల్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అన్ని విధాలుగా గాలింపు కొనసాగుతోందని,



బాలయ్య ఆచూకీ లభించే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. ప్రజలందరూ వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు. అధికారులు కూడా వర్షాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, పనులు జరుగుతున్న ప్రాంతాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు.

# ఈ20 పెట్రోల్ వాహనాలకు సురక్షితమే

ఈ20 పెట్రోల్ (20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్) వల్ల వాహనాల ఇంజిన్లు త్వరగా దెబ్బతింటాయా తుప్పు పట్టి వాహనాల ఆయుష్షు తగ్గుతుందా? ఇటీవలి కాలంలో ఈ అంశంపై సోషల్ మీడియాలో, వాహనదారుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ వేదికగా దీనిపై స్పష్టత ఇచ్చింది. ఈ20 ఇంధనం వల్ల ఇంజిన్ భాగాలు అరిగిపోవడం, తుప్పు పట్టడం లేదా వాహనం కాల పరిమితి తగ్గడం వంటి సమస్యలేవీ తలెత్తడం లేదని ప్రభుత్వం సమర్థించుకుంది. ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం భారత్‌కు ఇంధన భద్రతను అందించడంతో పాటు అంతర్జాతీయ ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గుల ప్రభావం నుంచి సామాన్య వినియోగదారుల్ని కాపాడుతుందని పేర్కొంది. లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. నీతి ఆయోగ్, వాహన తయారుదారులు, ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఆర్ఏఐ), సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐఏఎం), ప్రభుత్వ రంగ చమురు విక్రయ సంస్థలు (ఓఎంసీఎస్), ఇతర సాంకేతిక సంస్థల సలహాలతో దశలవారీగా, శాస్త్రీయంగా ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్‌లు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విస్తృత ప్రయోగాలు, ఫీల్డ్ ట్రయల్స్‌లో ఈ20 ఇంధనం వాహనాలకు పూర్తి సురక్షితమని నిరూపితమైందని సురేశ్? గోపి వెల్లడించారు.



**'ఇంజిన్ విఫలమైనట్లు ఆధారాల్లేవ్'**

ఇప్పటికే దేశంలో 15 శాతం ఇథనాల్ కలిగిన ఈ15o పెట్రోల్ 3 సంవత్సరాలకుపైగా, 19-20 శాతం ఇథనాల్ కలిగిన ఈ19-ఈ20 ఇంధనం రెండున్నర సంవత్సరాలకుపైగా వినియోగంలో ఉందని ప్రభుత్వం గుర్తుచేసింది. ఈ కాలంలో 20 కోట్లకుపైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకుపైగా పెట్రోల్ కార్లు ఈ ఇంధనంతో నడిచినా, ఇథనాల్ బ్లెండింగ్ కారణంగా ఇంజిన్ విఫలమైనట్లు ధ్రువీకరించిన ఆధారాల్లేవని తెలిపింది. ప్రభుత్వం ప్రకారం ఈ20 ఇంధనం ఎక్కువ ఆక్టేన్ వాల్యూ, మెరుగైన పనితీరు, తక్కువ కాలుష్యం వంటి ప్రయోజనాలు కలిగి ఉంది. దీంతో ఇంజిన్ మరింత సమర్థంగా పనిచేస్తుందని స్పష్టం చేసింది. ఇంకా పబ్లిక్ సెక్టార్ చమురు మార్కెటింగ్ కంపెనీలు రైతుల వద్ద ఇథనాల్‌ను మంచి మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నాయని ప్రభుత్వం వివరించింది. జు20 ఫ్యూయెల్ క్యాంపెయిన్ చమురు కంపెనీలకు లాభం కోసం కాకుండా ఇంధన భద్రత, ధరల్లో స్థిరత్వం, రైతుల సంక్షేమం, విదేశీ మారక నిల్వల ఆదా కోసం చేపట్టిన వ్యూహాత్మక చర్య అని తెలిపింది.

**'ఇంధన ధరల్ని పరిమితంగానే పెంచాం'**

భారతదేశం క్రూడ్ ఆయిల్ దిగుమతులపై అధికంగా ఆధారపడుతున్నందున ఆ భారాన్ని తగ్గించుకునేందుకు దేశీయంగా ఇథనాల్ మిశ్రమం వ్యూహాత్మకంగా కూడా కీలకం అని పేర్కొంది. మరోవైపు పశ్చిమాసియా సంక్షోభ సమయంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరిగినా, దేశీయంగా ఇంధన ధరలు పరిమిత స్థాయిలోనే పెరిగాయని కేంద్రం తెలిపింది. 2026 ఫిబ్రవరి నుంచి క్రూడ్ ధరలు 70-80 శాతం వరకు పెరిగినా దేశీయంగా 7-8 శాతం మాత్రమే పెంచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ముడి చమురు ధర గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు పెట్రోల్ ధర లీటరుకు రూ. 125 వరకు వెళ్లే అవకాశం ఉన్నా, దిల్లీలో వినియోగదారులకు రూ. 94.77 కే అందించినట్లు తెలిపింది.

**మైలేజ్ 2-6 శాతం వరకు తగ్గొచ్చు: నితిన్ గడ్కరీ**

ఇక జు20 పెట్రోల్ వాడితే వాహనాల మైలేజ్ 2 నుంచి 6 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లోక్‌సభలో తెలిపారు. ఇది వాహనం, మోడల్‌ను బట్టి ఉంటుందన్నారు. అంతే కానీ ఈ ఇంధనం వల్ల ఇంజిన్ దెబ్బతినడం, పనితీరు తగ్గడం లేదా ఇతర సాంకేతిక లోపాలు వచ్చినట్లు ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో ఎలాంటి ఆధారాలు లభించలేదని స్పష్టం చేశారు. ఈ20 పెట్రోల్‌తో మరింత మెరుగైన యాక్సిలరేషన్, సాఫీ రైడ్ క్వాలిటీ సహా కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.

**వందేమాతరం బిల్లు ఆమోదం**

యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం తర్వాత రోజు కూడా లోక్‌సభలో వాయిదాలపర్వం కొనసాగింది. గురువారం ఉదయం 11గంటలకు సభ సమావేశం కాగానే వివిధ అంశాలపై చర్చకు పట్టుబడుతూ విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. వెల్‌లోకి దూసుకెళ్లి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగనివ్వాలని స్పీకర్ ఓంబిర్లా కోరినప్పటికీ విపక్ష సభ్యులు నినాదాలు ఆపలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనటంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత తిరిగి సమావేశమైనా పరిస్థితిలో మార్పు లేకపోవటంతో మధ్యాహ్నం 3 గంటల వరకు మళ్లీ వాయిదావేశారు. ఆ తర్వాత తిరిగి సమావేశమైన లోక్‌సభ జాతీయ గేయం 'వందేమాతరం' అవమానాన్ని నివారించే బిల్లుపై స్వల్ప చర్చ తర్వాత ఆమోదించింది. అనంతరం లోక్‌సభ శుక్రవారానికి వాయిదాపడింది.

## చీమలవలస రైతు సేవా కేంద్రం పరిధిలో పంట నమోదు కార్యక్రమం ప్రారంభం...



గ్రామ వ్యవసాయ సహాయకుడు "నూక భగవత్ కుమార్"

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

చీమలవలస రైతు సేవా కేంద్రం పరిధిలోని కొర్లకోట రెవెన్యూ గ్రామంలో ఖరీఫ్--2026 పంట నమోదు కార్యక్రమం ప్రారంభమైనట్లు గ్రామ వ్యవసాయ సహాయకుడు నూక భగవత్ కుమార్ తెలిపారు. కొర్లకోట రెవెన్యూ గ్రామంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 1,493 ఎకరాల వరి సాగు విస్తీర్ణం, సుమారు 6,500 కమతాల్లో పంట నమోదు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి రైతు తాము సాగు చేసిన పంటను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ రోజు సర్వే నంబర్లు 90 నుండి 118 వరకు పంట నమోదు కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మిగిలిన సర్వే నంబర్లలో కూడా ముందుగా షెడ్యూల్ ప్రకారం పంట నమోదు చేపడతామని తెలిపారు. పంట నమోదు నిర్వహించే సర్వే నంబర్లు, తేదీ, సమయాన్ని ఒక రోజు ముందుగానే రైతుల మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. అందువల్ల రైతులు నిర్ణీత సమయంలో తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. కౌలు రైతులు ఉన్నట్లయితే వారి వివరాలను ముందుగానే రైతు సేవా కేంద్రానికి అందజేయాలని, తద్వారా వారి పేరుపై పంట నమోదు చేసి ధాన్యం కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చని తెలిపారు. అలాగే మరణించిన రైతుల భూములు లేదా విదేశాల్లో నివసిస్తున్న భూ యజమానుల భూములను సాగు చేస్తున్న కౌలు రైతుల వివరాలు అందించినట్లయితే, నిబంధనల మేరకు వారి పేరుపై కూడా పంట నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. పంట నమోదు నిర్ణీత గడువులో పూర్తి చేయాల్సి ఉన్నందున రైతులందరూ తమ వివరాలను త్వరితగతిన రైతు సేవా కేంద్రానికి అందజేసి, వ్యవసాయ శాఖ పంపే ఎస్ఎంఎస్ ప్రకారం నిర్ణీత తేదీ, సమయంలో తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి పంట నమోదును పూర్తి చేసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయకుడు నూక భగవత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## మహిళా ప్రవళిక ఎస్సై పట్ల జరిగినట్లుగా కనిపిస్తున్న అనుచిత ప్రవర్తన తీవ్రంగా ఖండనీయం...

ఆమదాలవలస జనసేన మండల అధ్యక్షులు "కొత్తకోట నాగేంద్ర"

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:



ఆమదాలవలస జనసేన మండల అధ్యక్షులు కొత్తకోట నాగేంద్ర మాట్లాడుతూ మహిళా ఎస్సై పట్ల కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కార్యకర్తలు అనుచితంగా ప్రవర్తించినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. చట్టాన్ని అమలు చేసే మహిళా పోలీసు అధికారిణి పట్ల ఇలాంటి ప్రవర్తన అత్యంత ఖండనీయం. మహిళల గౌరవాన్ని కించపరచే విధంగా, విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. చట్టాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత. ఈ ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి, తప్పు చేసిన వారెవ్వరైనా రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నాము. మహిళల భద్రత, గౌరవం మరియు పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠను కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు.

## నర్రెలు బారిన భూములకు కృష్ణ, గోదారి జలాలు పారించిన అపర భగీరథుడు కేసీఆర్.

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి...

తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక జులై 30 సంగారెడ్డి ప్రతినిధి.




సంగారెడ్డి జిల్లా, కాలేశ్వరం ప్రాజెక్టులోని నంది మేడారం, మల్కాపేట, రాంపూర్, రాజేశ్వర రావు పేట, అన్నపూర్ణ, మల్లన్న సాగర్, అక్కారం, కొండపోచమ్మ సాగర్, రిజర్వాయర్లు, వాటిలోని పంపు హౌస్ లు, అలాగే ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు బిజీ కొత్తూరు, పూసు గూడెం, కమలాపురం కంపౌజుల మోటార్ల ద్వారా గోదావరి, కృష్ణా జిల్లాలో తెలంగాణలోని బీడు భూములకు చేరుతున్నాయి.

ఎవరెన్ని అబద్ధాలు చెప్పినా..ఎవరెన్ని కుట్రలు చేసినా..నేను తెలంగాణకు నీళ్లు అందిస్తున్నవి నాడు కేసీఆర్ నిర్మించిన రిజర్వాయర్లు పంపు హౌస్ లే.. అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటన తెలియజేశారూ.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223